తొలి సమయం
గురువారం । 25 । జూన్ । 2026

## ఘనంగా పల్స్ పోలియో అవగాహన కార్యక్రమం





**తొలి సమయంమరిపెడ, జూన్ 24:**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రాబోయే ఆదివారం (28వ తేదీన) జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంపై బుధవారం ఒక ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మరిపెడ మున్సిపల్ ఛైర్పర్సన్ విశారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ.. ఐదేళ్లలోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. 28వ తేదీ ఆదివారం నాడు మున్సిపాలిటీ పరిధిలోని లబ్ధిదారులందరికీ చుక్కల మందు అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ ఛైర్పర్సన్ విశారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈ పోలియో నిర్మూలన కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యమై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరేష్ రెడ్డి, కౌన్సిలర్లు గౌతమ్ రెడ్డి, సురేష్, రాము, హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ, ఆచార్యులు, లలిత కుమారి, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ది గాడ్ తెరిస్సా మహిళా మండలి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**తొలి సమయం, ఇల్లందు;జూన్, 24:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలోని నెం.14 బస్తీలో ది గాడ్ తెరిస్సా మహిళా మండలి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య, ఆరోగ్య పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని , మరియు / సంస్థల సహకారంతో, డా. ప్రసాద్ (, కొత్తగూడెం) ఆదేశాల మేరకు చేపట్టారు. శిబిరంలో హెచ్ఐవి, సిఫిలిస్, హెపటైటిస్–బి, హెపటైటిస్–సి సంబంధిత రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన వారికి సాధారణ వైద్య సేవలు, మందులు అందజేశారు. ఈ సందర్భంగా ది గాడ్ తెరిస్సా మహిళా మండలి ప్రాజెక్టు మేనేజర్ మైప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హెచ్ఐవి/ఎయిడ్స్పై ప్రజల్లో అవగాహన పెరగాల్సిన అవసరం ఉందన్నారు. హెచ్ఐవి సంక్రమించే నాలుగు ప్రధాన మార్గాలను వివరించి, సిఫిలిస్, హెపటైటిస్–బి, హెపటైటిస్–సి వ్యాధులు కూడా అసురక్షిత లైంగిక సంబంధాల ద్వారా వ్యాపించే అవకాశమున్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా రూపొందించిన "బ్రేక్ ఫ్రీ" యాప్, సెల్ఫ్ రిస్క్ అసెస్మెంట్ విధానాల గురించి ప్రజలకు వివరించారు. కౌన్సిలర్ జయరాజు మాట్లాడుతూ ఐసీటీసీ ద్వారా అందించే హెచ్ఐవి పరీక్షలు, మందులు, వైరల్ లోడ్ పరీక్షలు వంటి ఉచిత సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం కమ్యూనిటీ సభ్యులు, సాధారణ ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించి ఫలితాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి వైద్యులు డా. హర్షవర్ధన్, రాజేష్, స్టాఫ్ నర్సులు, ఆశా వర్కర్లు, , , సిబ్బంది మరియు ది గాడ్ తెరిస్సా మహిళా మండలి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## స్నేహ సౌరభం పరిమళించిన వేళ..

### డిప్యూటీ తహసీల్దార్గా బాధ్యతలు స్వీకరించిన చిన్ననాటి మిత్రుడికి ఆత్మీయ సన్మానం

**తొలి సమయం రిపోర్టర్ దనకొండ రవి**



**తొలి సమయం, ఇల్లందు;జూన్, 24:**
చిన్ననాటి నుంచి కలిసి పెరిగిన స్నేహబంధం మరోసారి ఆత్మీయతను చాటుకుంది. ఇటీవల డిప్యూటీ తహసీల్దార్గా నియమితులై విధుల్లో చేరిన తమ చిన్ననాటి మిత్రుడిని స్నేహితుల బృందం ఘనంగా అభినందించింది. ఈ సందర్భంగా మిత్రులు కలిసి ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకుని పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి సాధించిన ఈ విజయంతో తమ మిత్రుడు ఉన్నత స్థాయికి చేరుకోవడం గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో విశిష్ట సేవలు అందించాలని ఆకాంక్షించారు. డిప్యూటీ తహసీల్దార్గా బాధ్యతలు చేపట్టిన మిత్రుడు స్నేహితుల అభినందనలకు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి ప్రోత్సాహం తన విజయానికి బలమైందని అన్నారు. ఉద్యోగ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ ఆత్మీయ కలయికలో మిత్రబృంద సభ్యులు పాల్గొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. స్నేహ సౌరభం పరిమళించిన ఈ సమావేశం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, దేశ బోయిన రవీందర్ యాదవ్, కడారి.నటరాజ్ పాల్గొన్నారు.

## పాఠశాలలో నెమలిని రక్షించిన సిబ్బంది, విద్యార్థులు. ఉమాశంకర్ అభినందనలు





**తొలి సమయం,ఇల్లందు;జూన్, 24:**
స్థానిక ఎంపీపీఎస్ పాఠశాల ఆవరణలోకి బుధవారం ఉదయం ఓ నెమలి రావడంతో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు సమయస్ఫూర్తితో స్పందించి దానిని రక్షించారు. ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో పాఠశాల ప్రాంగణంలోకి వచ్చిన నెమలిని కుక్కలు వెంటాడుతుండగా, పాఠశాల స్కావెంజర్తో పాటు విద్యార్థులు అప్రమత్తమై దానిని సురక్షితంగా పట్టుకొని పాఠశాల వంటగదిలో భద్రపరిచారు. విషయాన్ని వెంటనే మండల విద్యాశాఖాధికారి () ఉమాశంకర్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం పాఠశాలకు చేరుకున్న అటవీ శాఖ అధికారులు నెమలిని స్వాధీనం చేసుకుని సురక్షిత ప్రాంతానికి తరలించారు. ఈ సందర్భంగా ఉమాశంకర్ మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు వన్యప్రాణులు ఎంతో కీలకమని, వాటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రమాదంలో ఉన్న జాతీయ పక్షిని రక్షించి జీవకారుణ్యాన్ని చాటుకున్న విద్యార్థులు, పాఠశాల సిబ్బందిని ఆయన అభినందించారు. కుక్కల బారి నుంచి నెమలిని కాపాడి వెంటనే సమాచారం అందించిన విద్యార్థుల సామాజిక బాధ్యతను, పాఠశాల సిబ్బంది సమయస్ఫూర్తిని అటవీ శాఖ అధికారులు జూలూరుపాడు గుగులోత్ తారాసింగ్, ఇల్లందు బీట్ ఆఫీసర్ బాలకృష్ణ ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాన్ దేవదత్తం, ఉపాధ్యాయులు ఆంగోత్ రమేష్, స్వరూప, కృష్ణవేణి, సుశీల, సీఆర్పీ శేఖర్, సుమలత తదితరులు పాల్గొన్నారు.